NATIONAL SRVICE SCHEME

**REPORT ON " VANYAPRANULA SANRAKSHANA-BIO DIVERSITY".**

NAME OF THE UNIVERSITY/COLLEGE : GOVERNMENT DEGREE COLLEGE, PORUMAMILLA.

NAME OF THE PRINCIPAL :Sri.R.ADINARAYANA REDDY

Name and Date of the Event : "VANYAPRANI SANRAKSHNA-BIO DIVERSITY,05.10. 2019.

Organized by : NSS UNIT, FOREST DEPT.PORUMAMILLA.&Students.

Program Officer. : Sri.N.B.SivaRami Reddy,

No. of Students participated : 125 (NSS VOLUNTEERS&STUDENTS)

On the part of"WORLD ANIMAL DAY celebrations GOVT.Degree College PORUMAMILLA NSS UNIT,NCC Cadets PORUMAMILLA FOREST Dept.combindly Conducted "VANYAPRANI SANRAKSHNA-BIO DIVERSITY, Awareness program.In this program vice-principal & NSS PO sri N.B.Sivarami Reddy garu starting with tree plantation along with Forest employees.After tree plantation he delivered a inspirational speech on importance of"VANYAPRANI SANRAKSHNA-BIO DIVERSITY, NCC Co-ordinator Sri K.A.JamalBasha, Zoology lecturer Dr.Veera nagendrakumar,Botany Depot. incharge kum.Sajidabi and all the teaching staff members and students are participated in this program.At the end of the program refreshments were distributed to the students.


















# వన్యప్రాణుల సంరక్షణను బాధ్యతగా తీసుకోండి

పోరుమామిళ్ల, అక్టోబరు 5 : వన్యప్రాణుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి అన్నారు. శనివారం వన్యప్రాణుల సంరక్షణా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలునాటి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న వన్య ప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మోటారుబైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది కరుణాకర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు జమాల్‌బాష పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు, అటవీ సిబ్బంది

ఆంధ్రజ్యోతి ABN Sun, 06 October 2019
https://epaper.andhrajyothy.com/c/44395524

ఈనాడు
epaper.eenadu.net

# వన్య ప్రాణులను సంరక్షిద్దాం

**పోరుమామిళ్ల, న్యూస్‌టుడే:** వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యతని అటవీ క్షేత్రస్థాయి అధికారి సుబ్బరాయుడు విద్యార్థులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలను శనివారం నిర్వహించారు. అటవీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వన్యప్రాణులను వేటాడటం నేరమన్నారు. అటవీ ప్రాంత సమీపంలోని గ్రామాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధ్యాపకులు శివరామిరెడ్డి, వీరనాగేంద్ర, షాజిదా, జమాల్‌బాషా, అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో అటవీ అధికారులు



విజేతకు బహుమతిని ప్రదానం చేస్తున్న అధికారులు

Date : 06/10/2019 EditionName : ANDHRA PRADESH( KADAPA, BADVEL ) PageNo : Page 01

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న విద్యార్థులు,అధికారులు

**పోరుమామిళ్ల:** వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సుబ్బరాయుడు, అధ్యాపకులు శివరామిరెడ్డి, వీరనాగేంద్రకుమార్, జమాల్‌బాషా అన్నారు.వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక అటవీశాఖ సిబ్బంది పట్టణంలో బైక్ ర్యాలీ చేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో కలసి ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం 'వన్యప్రాణుల సంరక్షణ– మన కర్తవ్యం'అన్న అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను విచక్షణా రహితంగా నరుకుతుండటం వల్ల వన్యప్రాణులకు రక్షణ కరువైందన్నారు. అడవులు దట్టంగా ఉన్నపుడు వన్యప్రాణులు స్వేచ్ఛగా జీవిస్తాయన్నారు. కొంతమంది వన్యప్రాణులను వేటాడి చంపుతున్నారని, అలాంటి వారికి కఠినశిక్షలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల రేంజి అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి Sun, 06 October 2019
https://epaper.sakshi.com/c/44395384